క్లుప్తంగా

రూ.లక్ష విరాళం



రుద్రూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి శుక్రవారం పాఠశాల పూర్వ విద్యార్థి చిరంజీవి రూ.లక్ష విరాళాన్ని ప్రకటించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న గణతంత్ర వేడుకలకు ఆయన హాజరై విరాళాన్ని ప్రకటించారు. చిరంజీవి ఇదే పాఠశాలలో చదువుకుని ప్రస్తుతం లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. చిరంజీవిని అభినందిస్తూ ఉపాధ్యాయ బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు సన్మానించారు. సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్, ఎంపీపీ సుజాత పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



నవీపేట: బహదూర్‌పురకాలనీకి చెందిన నిరుపేదలకు జనవికాస్ సేవా సంస్థ శుక్రవారం దుప్పట్లను పంపిణీ చేసింది. చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో వృద్ధులకు ఆసరాగా నిలిచేందుకు దుప్పట్లను అందించినట్లు సంస్థ జిల్లా అధ్యక్షుడు తెడ్డు పోశెట్టి ఈ సందర్భంగా పేర్కొన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. ఉప సర్పంచ్ మల్లేష్, మైనారిటీ నాయకులు మోహీజ్, గౌస్, యూసుఫ్, అమాన్ ఖురేషి పాల్గొన్నారు.

సన్మానం



బోధన్‌టౌన్(బోధన్): దళితుల సంక్షేమంతోపాటు, వారి అభివృద్ధికి 25 ఏళ్లుగా కృషి చేస్తున్న మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు ఆనంపల్లి ఎల్లంను రాష్ట్ర కమిటీ ఘనంగా సన్మానించింది. శుక్రవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించినట్లు రాష్ట్ర కమిటీ ప్రతినిధులు వెల్లడించారు.

పోస్ట్‌మాన్ సేవలు అభినందనీయం



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామస్తులకు 30 ఏళ్లు సేవలందించిన పోస్ట్‌మ్యాన్ కొటిక భూమేశ్వర్ సేవలు అభినందనీయమని స్థానిక సర్పంచ్ ఇందూర్ సాయన్న అన్నారు. చేపూర్‌లో శుక్రవారం పదవీ విరమణ పొందిన పోస్ట్‌మ్యాన్ భూమేశ్వర్ దంపతులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

ఆర్‌అండ్‌బీ ఏఈకి..



బాల్కొండ: బాల్కొండ మండల ఆర్‌అండ్‌బీ ఏఈ వినీత్‌ను శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జలాల్‌పూర్ జీపీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామంలో మన ఊరు– మన బడిలో పాఠశాల పనులను సకాలంలో నాణ్యతా ప్రమాణాలతో చేపించడంపై ఆనందం వ్యక్తం చేశారు. సర్పంచ్ కల్పన, ఉప సర్పంచ్ లింబారెడ్డి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

సరస్వతి దేవి విగ్రహావిష్కరణ



రుద్రూర్ : చిక్కడపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ పుష్పలత ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల ఆవరణలో శాస్త్రోక్తంగా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటుకు కృషి చేసిన సర్పంచ్‌ను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు వ్యాపార మెలకువలపై అవగాహన

రుద్రూర్: యువత వ్యాపార నిర్వహణలో సక్సెస్ కావడానికి కోటగిరి మండల కేంద్రంలో శనివారం ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఆర్గనైజర్ కొత్తపల్లి రమేష్ తెలిపారు. స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉదయం పది గంటలకు ప్రారంభమవుతుందన్నారు. చిన్న చిన్న వ్యాపారం చేయాలనే ఆసక్తి ఉన్నవారికి రుణం అందజేస్తారని పేర్కొన్నారు. రుద్రూర్, పొతంగల్, కోటగిరి మండలాల యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



నవీపేటలోని ఐకేపీ కార్యాలయం ఎదుట ..



నవీపేట జీపీలో..



ఆర్మూర్‌లో.. ఎంపీడీవో శ్రీనివాస్



భరతమాత వేషధారణలో చిన్నారి



ఆర్మూర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో..



వర్ని: పూలమాల వేస్తున్న సర్పంచ్ నాగమణి



మోస్రాలో.. తహసీల్దార్ శ్రీకాంత్ రావు



ఎడపల్లిలో.. తహసీల్దార్ మోతి సింగ్



రెంజల్‌లో.. ఎంపీడీవో శంకర్



బాల్కొండ మండల కేంద్రంలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



బోధన్ కోర్టులో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి రవి కుమార్



ముప్కాల్‌లో.. ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు



మెండోరాలో .. ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు



రెంజర్ల సహకార సంఘంలో విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న చైర్మన్, తదితరులు

- ఘనంగా గణతంత్ర వేడుకలు
- స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్న ప్రజలు

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలో గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.



వేల్పూర్‌లో.. ఎంపీపీ భీమ జమున



బోధన్ ఆర్డీవో కార్యాలయంలో.. ఆర్డీవో రాజాగౌడ్



బోధన్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో..



వేల్పూర్ పోలీస్‌స్టేషన్‌లో ..



కమ్మర్‌పల్లిలో.. తహసీల్దార్ ఆంజనేయులు



నందిపేటలో.. తహసీల్దార్ ఆనంద్



నందిపేట ఎంపీడీవో కార్యాలయంలో..



నందిపేట: ప్రదర్శన చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది



జెంటిల్ కిడ్స్ పాఠశాలలో వివిధ వేషధారణలో విద్యార్థులు



ఆర్మూర్ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో..



ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..



మాక్లూర్ ఎంపీడీవో కార్యాలయంలో..



జెండా వందనం చేస్తున్న మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ గంగారెడ్డి



ఫారెస్టు ఆఫీసులో .. డీఎఫ్‌వో వికాస్ మీనా



జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో..



బోధన్ ఎంపీడీవో కార్యాలయంలో..



కోటగిరి తహసీల్‌లో ..



సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ మహిళలు



సాలూర జీపీలో.. సర్పంచ్ భుయ్యాన్ చంద్రకళ

సాలూరలో.. తహసీల్దార్ మల్లేశం

పోతంగల్‌లో.. తహసీల్దార్ రమేష్

సంక్షిప్తం

వయో వృద్ధుల సంక్షేమానికి కృషి చేయాలి

పెర్కిట్(ఆర్మూర్): భారత దేశం 75వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న తరుణంలో ప్రభుత్వాలు వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేయాలని మామిడిపల్లి శ్రీ అనంత ఆంజనేయ స్వామి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్యాల పోశెట్టి అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో శుక్రవారం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అసోసియేషన్ సభ్యులు వెల్మల నడ్పి మల్లయ్య, పవన్ రెడ్డి, లక్కారం పోశెట్టి, రాజన్న, సాయన్న, భాజన్న పాల్గొన్నారు.

నందిపేట మండల ముస్లిం కమిటీ ఎన్నిక

నందిపేట్ (ఆర్మూర్): నందిపేట మండల ముస్లిం మైనార్టీ కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామాల మసీద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శుక్రవారం ఖుదన్పూర్‌లోని షాదీఖానా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా మహమ్మద్ జావిద్(ఖుదన్పూర్) ఉపాధ్యక్షులుగా షేక్ ఫరీద్(తొండకూర్), మొయిన్(మల్లారం), కార్యదర్శిగా మహమ్మద్ అక్బర్(డొంకేశ్వర్), కోశాధికారిగా మహమ్మద్ మహీముద్(తల్వేద) సహాయ కార్యదర్శిగా ఆయూబ్(నందిపేట్), తదితరులు ఎన్నికయ్యారు.

మొరం మాఫియా ఆగడాలను అరికట్టండి

బాల్కొండ: మండల కేంద్రంలో మొరం మాఫియా ఆగడాలను అరికట్టండి అంటూ మండల కేంద్రానికి చెందిన రియాజ్ శుక్రవారం తహసీల్దార్ శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి రోజు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 5 వరకు మొరం అక్రమంగా రవాణా చేస్తున్నా పట్టించుకునే వారే లేరన్నారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనం కళ్ల ముందే మొరం రవాణా అవుతున్న చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. మొరం అక్రమ రవాణాను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు.

పాస్టర్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

భీమ్‌గల్: భీమ్‌గల్ మండల పాస్టర్స్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇమ్మానుయేల్, ఉపాధ్యక్షుడిగా పాల్, జనరల్ కార్యదర్శిగా మనోహర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, మీడియా ఇంచార్జ్‌గా జేజే శ్యామ్‌లను యూనియన్ సభ్యులు ఎన్నుకున్నారు.

పిల్లలకు స్వర్ణామృతం పంపిణీ

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కేదారీశ్వర ఆశ్రమంలో శుక్రవారం పిల్లలకు స్వర్ణామృతం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహరాజ్ 14 సంవత్సరాల లోపు పిల్లలకు స్వర్ణామృత ప్రాశన చుక్కలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వర్ణామృత ప్రాశన వల్ల మేధోశక్తి, రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.

రక్తదాన శిబిరం

రెంజల్(బోధన్): బోర్గాంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్, హిందూ సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరానికి యువత నుంచి స్పందన లభించింది. స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు. సర్పంచ్ వాణి, జెడ్పీటీసీ విజయ శిబిరాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. రెడ్‌క్రాస్ డివిజన్ ఉపాధ్యక్షుడు అష్ఫాక్ అహ్మద్, హిందూ సొసైటీ అధ్యక్షుడు మసూద్, ఎంపీటీసీ రుక్మిణీ, మండల ఆరోగ్య విస్తర్ణ అధికారులు శ్రావణ్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

చలో అమృత్‌సర్‌ను విజయవంతం చేయండి

నర్సింహ నాయుడు

ఆర్మూర్: పసుపు బోర్డు ఆర్మూర్‌లో నెలకొల్పడంతోపాటు గిట్టుబాటు ధర చెల్లించాలనే డిమాండ్ల సాధన కోసం వచ్చే నెల 13న పంజాబ్‌లోని అమృత్‌సర్ నుంచి ఢిల్లీ వరకు నిర్వహించనున్న ర్యాలీకి రైతులు కదిలి రావాలని తెలంగాణ పసుపు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటపాటి నర్సింహ నాయుడు పిలుపునిచ్చారు. ఆర్మూర్ పట్టణం మామిడిపల్లి రైతు సేవా కేంద్రంలో ఆయన మాట్లాడారు. పసుపునకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.20 వేల సాధనకై చలో అమృత్‌సర్ నినాదంతో సంయుక్త కిసాన్ మోర్చా ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఆందోళనకు తరలి రావడానికి ఆసక్తి ఉన్న రైతులు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకొని, రైల్వే రిజర్వేషన్ చేయించుకోవాలని సూచించారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్

పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	గుంటూరు కారం (తెలుగు) - 12.30, 7.00, 10.20 నా సామిరంగ (తెలుగు) - 3.50
స్క్రీన్-2 –	ఫైటర్ (హిందీ) 3డీ - 11.15, 2.50, 6.25, 10.00
స్క్రీన్-3 –	హనుమాన్ (తెలుగు)- 11.20, 2.40, 6.00, 9.20
స్క్రీన్-4 –	కెప్టెన్ మిల్లర్ (తెలుగు) - 12.50, 4.00, 10.30 హనుమాన్ (తెలుగు) - 7.10

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి

జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

బాల్కొండ: రాజ్యాంగ స్ఫూర్తిని కాంగ్రెస్ నాయకులు, అధికారులు కాపాడాలని బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బాల్కొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బలహీన వర్గాల ప్రజలకు కులమతాలకతీతంగా సమాన హక్కులు ఉండాలనే ఉద్దేశంతో లిఖించిందే రాజ్యాంగం అన్నారు. నియోజకవర్గంలో రాజ్యాంగ స్ఫూర్తి కనబడటం లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మధుశేఖర్, కోటపాటి నరసింహ నాయుడు, పార్టీ అధ్యక్షులు బద్దం ప్రవీణ్‌రెడ్డి, ఎంపీపీ లావణ్య, జెడ్పీటీసీ దాసరలి లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

గడ్డి మందుపై రూ.లక్ష ఉచిత బీమా

కమ్మర్‌పల్లి: గడ్డి మందు కొనుగోలు చేసి రూ. లక్ష ఉచిత బీమా పొందాలని కమ్మర్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రేగుంట దేవేందర్ పేర్కొన్నారు. శుక్రవారం సహకార సంఘంలో స్వాల్ కంపెనీకి చెందిన పెరియో గడ్డి మందు కొనుగోలుపై ఉచిత బీమా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు లీటరు గడ్డి మందు రూ.850తో కొనుగోలు చేసి ఉచిత ప్రమాద బీమా సదుపాయం పొందాలన్నారు. సొసైటీ డైరెక్టర్లతో పాటు, పలువురు రైతులకు ఉచిత బీమా సదుపాయం గురించి అవగాహన కల్పించారు. డైరెక్టర్లు రెంజర్ల మహేందర్ తీగల హరీష్, కొత్తపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.